RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

epaper.tgdailynews.com | సంపుటి : 01 సంచిక : 226 | శుక్రవారం, ఆగస్టు 28, 2026 , | పేజీలు - 06 | వెల : 3/-

### రాఖీ పౌర్ణమి సందర్భంగా

## 5,000 ప్రత్యేక బస్సులు..

### రద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు: మంత్రి పొన్నం



**హైదరాబాద్, ఆగస్టు 27:** రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆగస్టు 27 గురువారం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు ప్రయాణికుల సౌకర్యార్థం 5,000 ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఆగస్టు 26న మిలాద్-ఉన్-నబీ, ఆగస్టు 28న రాఖీ పౌర్ణమి, ఆగస్టు 30న ఆదివారం సెలవు రావడంతో పండుగకు ముందే ప్రయాణికుల రద్దీ ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. అలాగే తిరుగు ప్రయాణాల రద్దీ ఆగస్టు 30 ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు. గత ఏడాది రాఖీ పౌర్ణమి సందర్భంగా 4,760 ప్రత్యేక బస్సులను నడిపించగా, ఈ ఏడాది ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 240 బస్సులను అదనంగా పెంచి మొత్తం 5,000 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.గత ఏడాది ఉన్నారని తెలిపారు.

## ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్..

### యువ అథ్లెట్లతో ప్రధాని వర్చువల్ ఇంటరాక్షన్

**న్యూఢిల్లీ :** దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు(గురు వా రం)నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ (డైలాగ్) కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యా ప్తంగా ఉన్న యువ అథ్లె ట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభా షించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో



అవసరమని మోదీ పేర్కొన్నారు.ఒలింపిక్స్‌లో భా రత్ తగిన ప్రాతినిధ్యం వహిం చట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకా రులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్య్ర కమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధి ంచాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం..ఇచ్చారు.

### యాదాద్రి గుడి బోర్డులో సినీ హీరో సతీమణి,

## ఆంధ్రా వాళ్లను తొలగించాలి

### : కవిత



**హైదరాబాద్:**కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేసారు. ముఖ్యమంత్రి పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదు ఆంధ్రా రేవంత్ రెడ్డి అంటూ మం డిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా పనిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ భక్తుల పెసలతో క ట్టిన యాదాద్రి గుడి లో మెంబర్ గా ఆంధ్రా హీరో భార్యకు అవకాశం కల్పించారని వ్యాఖ్యానించారు. యాదాద్రి గుడి బోర్డులో కూడా ఆంధ్రావాళ్లను తొలగించాలని డిమాండ్ చేసారు. హరీష్ పైన సంచలన వ్యాఖ్యలు చేసారు.టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఆంధ్రా వాళ్ల ఏజెంట్ గా ఉన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తెలంగాణలో పాలన నడుస్తోందని విమర్శించారు. అందుకే ఈ ముఖ్యమంత్రి తెలంగాణ వాళ్లకు అన్యాయం జరిగితే మాట్లాడటం లేదన్నారు. ఈ సీఎం కు ఇప్పటికైనా తెలంగాణ సోయి రావాలని... లేదంటే ఆయన ఎప్పుడు కనిపించిన సరే ఆంధ్రా రేవంత్ రెడ్డి అనే పిలుస్తానని చెప్పుకొచ్చారు. ఈ ముఖ్యమంత్రి కి బీజేపీ, ఆంధ్రావాళ్లతో లాలూచీ ఉందని... అందుకే తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోవటం లేదని ఆరోపించారు.

### షాకింగ్ రిజల్ట్స్ ఎన్నికలొస్తే ఎన్డీయే

## విపక్షాలకు దక్కే సీట్లు ఇవే..!

**న్యూఢిల్లీ :**దేశవ్యాప్తంగా ఈ మధ్య కాలంలో రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో నిర్వహించిన విద్యార్థుల ఉద్యమం తర్వాత ఎన్డీయేకు ఎదురుదెబ్బలు తగిలాయి. ఢిల్లీలో ఆందోళనల మీద పార్లమెంట్ కు వచ్చి ప్రకటన చేయలేని స్థితికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా వెళ్లిపోయారు. దీనికి బదులుగా రోజూ విపక్షాలు పార్లమెంట్ ను స్తంభింపజేస్తున్నా పట్టించుకోకుండా అలాగే ఉండిపోయారు. ఈ నేపథ్యంలో దేశంలో ఓటర్ల నాడి ఎలా ఉందో తెలుసుకునేందుకు ఇండియా టుడే ఎప్పటిలాగే మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే నిర్వహించింది.దేశంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయే, ఇండియా కూటముల్లో ఎవరు గెలుస్తారు, లోక్ సభలో ఎవరికి ఆధిక్యం లభిస్తుందన్న అంశంపై ఇండియా టుడే నిర్వహించిన ఈ సర్వేలో షాకింగ్ ఫలితాలు



వచ్చాయి. ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు జరిగితే తిరిగి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారం నిలబెట్టుకుంటుందని ఇందులో తేలింది. కానీ ఈ ఏడాది జనవరిలో మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే నిర్వహించే నాటికి ఉన్న 352 సీట్ల అంచనా నుంచి 326 సీట్లకు పడిపోతుందని తేలింది. అంటే 26 ఎంపీ సీట్లను ఎన్డీయే కోల్పోతుందన్న మాట.కాక్రోచ్ ఉద్యమం తర్వాత నిర్వహించిన ఈ సర్వేలో ఎన్డీయేకు ఓటర్ల ఆదరణ దాదాపుగా చెక్కుచెదరలేదని అర్థమవుతోంది. మరోవైపు విపక్ష ఇండియా కూటమికి ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే 185 సీట్లు వస్తాయని మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే అంచనా వేసింది. ఈ ఏఢాది జనవరిలో 182 సీట్లు వస్తాయని అంచనా వేశారు. ఈ లెక్కన చూస్తే గత లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి సాధి ంచిన 234 సీట్లతో పోలిస్తే ఈ రెండూ తక్కువే కావడం విశే షం. ఈ ఏడాది జూలై 1, ఆగస్టు 25 మధ్య మొత్తం 25,184 మందిపై ఈ సర్వే నిర్వహించినట్లు ఇండియా టుడే తెలిపింది

### నేపాల్‌లో చిక్కుకున్న 23 మంది

## తెలంగాణ వాసుల గుర్తింపు

### : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్:** నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణకు చెందిన 23 మందిని ప్రాథమికంగా గుర్తించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వీరికి సంబంధించిన వివరాలను కేంద్ర విదేశాంగ శాఖకు పంపించినట్లు వెల్లడించారు. నేపాల్‌లో ఉన్న తెలంగాణ ప్రజల భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోందని మంత్రి తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.
భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులునేపాల్ రాజధాని కాఠ్మాండులోని భారత రాయబార కార్యాలయంతో పాటు నేపాల్ అధికారులతో కూడా రాష్ట్ర ప్రభుత్వం



సంప్రదింపులు జరుపుతోందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్కడ చిక్కుకున్న తెలంగాణ వాసుల పరిస్థితి, వారి భద్రతకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు.ప్రత్యేక హెల్ప్‌లైన్, కంట్రోల్ రూమ్ తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్, కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలోనూ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. బాధితుల కుటుంబాలకు అవసరమైన సమాచారం అందించేందుకు, సహాయక చర్యలను సమన్వయం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తోందని చెప్పారు. నేపాల్‌లో ఇంకా ఎవరైనా తెలంగాణకు చెందిన వారు చిక్కుకుని ఉంటే వారి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని మంత్రి కోరారు. బాధితుల వివరాలు అందిన వెంటనే వారి పరిస్థితిని తెలుసుకుని అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

### ప్రధాని రేసులో విజయ్..!

## ఏకంగా మూడో స్థానం..!




**తమిళనాడు:** తమిళనాడులో రెండేళ్ల క్రితం టీవీకే పార్టీని స్థాపించి, అనతికాలంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించి ఈ ఏడాది సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన జోసఫ్ విజయ్ జాతీయ స్థాయిలోనూ అంతే వేగంగా పాపులారిటీ పెంచుకుంటున్నారు. తాజాగా ఇండియా టుడే నిర్వహించిన మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వేలో ఈ విషయం నిర్ధారణ అయింది. తాజా సర్వేలో విజయ్ ప్రధాని రేసులో దేశంలో కీలకమైన నేతల్ని వెనక్కి నెట్టి ఏకంగా మూడో స్థానంలో నిలిచారు.2029లో జరిగే ఎన్నికల్లో దేశంలో ప్రధానిగా ఎవరు ఉంటే బాగుంటుందనే అంశంపై ఈ సర్వేలో అడిగిన ప్రశ్నకు టీవీకే అధినేత విజయ్‌కు 9.2 శాతం మంది మద్దతు ఇచ్చారు. ఈ జాబితాలో 48.7 శాతం మద్దతుతో ప్రధాని నరేంద్ర మోదీ, 27.1 శాతం మద్దతుతో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆయన కంటే ముందున్నారు. తమిళనాడులో టీవీకే ప్రభుత్వాన్ని నడుపుతున్న విజయ్ కూటమిలోనే కాంగ్రెస్ కూడా ఉంది. అయినా రాహుల్ తర్వాత ప్రధాని అభ్యర్థిగా జనం విజయ్ ను ఎంచుకోవడం విశేషం. అలాగే ప్రధాని అభ్యర్థిగా విజయ్ ప్రాచుర్యం నేపథ్యంలో రాహుల్ గాంధీ మద్దతులో కొంత తగ్గుదల ఉండవచ్చని అనుకోవచ్చు.ప్రధాని అభ్యర్థుల జాబితాలో విజయ్.. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ (2 శాతం ఓట్లు), ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ ( 1.7 శాతం ఓట్లు), ముందున్నారు.

## రాజధాని రైతులకు బంపర్ ఆఫర్స్

### సీఆర్డీయే కీలక నిర్ణయాలు..!

**అమరావతి:** రాజధానిలో భూసమీరణను వేగవంతం చేయాలని ఇవాళ సమావేశమైన రాజధాని ప్రాధికార సంస్థ అథారిటీ భేటీలో నిర్ణయించారు. ఇందుకోసం గతంలో భూములిచ్చిన వారితో పాటు ఇప్పుడు రెండో దశలో భూములిస్తున్న రైతులకూ ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించారు. వీటితో పాటు రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, శాకమూరులో సెంట్రల్ పబ్లిక్ లైబ్రరీ,కన్వెన్షన్ సెంటర్ కు రూ.596 కోట్ల కేటాయింపు వంటి నిర్ణయాలు తీసుకున్నారు.
రాజధాని అమరావతిలోని 29 గ్రామాల్లో రూ.1,437 కోట్లతో పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే దీనికోసం రూ.904 కోట్లకు ఆమోదం తెలపగా తాజాగా మరో రూ.533 కోట్లకు ఆమోదం తెలిపారు. రాజధానిలో మౌలిక వసతుల మాదిరిగానే గ్రామాల్లో కూడా




రోడ్లు, డ్రైన్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజి,తాగు నీటి లైన్లు, లైటింగ్ తదితర మౌలిక వసతులను కల్పిస్తారు. 29 గ్రామాల్లో ఎల్పీఎస్ లేఅవుట్లలోని చిన్న రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మించాలని తొలుత నిర్ణయించినా..అధ్యయనం తర్వాత బీటీ రోడ్లు నిర్మించాలని నిర్ణయించారు.హోటళ్లు, పాఠశాలలు,ఇతర ప్రాజెక్టులకు ఇప్పటికే భూములు కేటాయించిన ప్రాంతాల్లో పక్కనే కొంతమేర అదనంగా కోరుతున్న వారికోసం కొత్త విధానాన్ని తెస్తున్నారు. త్రీ స్టార్, ఫోర్ స్టార్, ఫైవ్ స్టార్ హోటళ్లు, నేషనల్, ఇంటర్నేషనల్ స్కూల్స్ అదనపు భూమిని కోరితే అమరావతిలోని ప్రస్తుత కనీస ధరపై కనీసం 250 శాతం ధరకు కేటాయించేందుకు అథారిటీ అనుమతి ఇచ్చింది. అమరావతిలో ప్రస్తుత కనీస ధర ఎకరాకు రూ.4.1 కోట్లు కాగా, కనీసం ఎకరాకు రూ.10.25 కోట్లకు తగ్గకుండా అదనపు భూమిని కేటాయిస్తారు. ప్రస్తుతం ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లోని రైతులకు ఒక్కో కుటుంబానికి గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకూ రుణమాఫీ చేస్తారు. 2026 జనవరి 1 వ తేదీకి ముందు వర్తిస్తుంది.

### ఆయన బతికే ఉన్నా

## తీవ్ర గాయాలతో ఉన్నారు

### : డొనాల్డ్ ట్రంప్



**అమెరికా:** ఇరాన్‌జరుగుతున్న యుద్ధం త్వరలోనే ముగియనుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తీవ్రంగా గాయ పడినప్పటికీ, ఇంకా ప్రాణాలతోనే ఉన్నారని పేర్కొన్నారు. ఒక కన్జర్వేటివ్ బ్రాడ్‌కాస్టర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ విషయాలను వెల్లడించారు."ఆయన బతికే ఉన్నప్పటికీ చాలా తీవ్రంగా గాయపడ్డారు. ఆయన శరీరం ఎడమవైపు భాగం, చేయి, కాలు మొత్తం దెబ్బతి న్నాయి" అని ట్రంప్ తెలిపారు. అయితే తన వ్యాఖ్యలకు ఆయన ఎలాంటి ఆధారాలు చూప లేదు. ఇరాన్ అధికారులు ఇప్పటికీ నిర్ణయాల కోసం ఖమేనీని సంప్రదిస్తున్నారని, ఇది ఆయన బతికే ఉన్నారనడానికి నిదర్శనమని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికా సైనిక చర్యల్లో భాగంగా రాత్రికి రాత్రే ఇరాన్‌కు చెందిన 22 బోట్లను ధ్వంసం చేశామని ట్రంప్ ప్రకటి ంచారు."మా నేవీ, సైన్యం అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఈ యుద్ధంలో త్వరలోనే మేం పెద్ద విజయం సాధించబోతున్నాం" అని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

శుక్రవారం, ఆగస్టు 28, 2026

తెలంగాణ దైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు

2

## కష్టకాలంలో కాపాడితే..

# అధికారమొచ్చాక తొక్కేస్తారా...

- ఒక్కొక్కటిగా బయటపడుతున్న కాంగ్రెస్ అంతర్గత విభేదాలు
- అవినీతి నాయకులకు పెద్ద పీట...
- నిబద్ధత గల కార్యకర్తలకు అవమానం
- స్థానిక ఎమ్మెల్యే వైఖరిపై మండిపడ్డ యాటకర్ల యాదయ్య



**?పరిగి, ఆగస్టు 28 (తెలంగాణ డైలీ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా పట్టి, సొంత నిధులను వెచ్చించి పార్టీ ఉనికిని కాపాడిన సీనియర్ నాయకులు, కార్యకర్తలపై స్థానిక ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరగణం పన్నుతున్న రాజకీయ కుట్రలు పరిగి నియోజకవర్గంలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. అధికార దాహంతో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ పార్టీ ప్రతిష్టను మసకబారుస్తున్న కొందరు నాయకులను ఎమ్మెల్యే గుడ్డిగా నమ్ముతున్నారని, దశాబ్దాలుగా పార్టీకి వెన్నుముకగా నిలిచిన సీనియర్లను దారుణంగా అవమానిస్తున్నారని పరిగి మండలం ఖుదవంద్ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత యాటకర్ల యాదయ్య తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ?గురువారం విలేకరుల సమావేశంలో యాటకర్ల యాదయ్య మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో రాత్రనక పగలనక పార్టీ గెలుపు కోసం కష్టపడిన అసలైన కార్యకర్తలకు స్థానిక నాయకత్వం తగిన గుర్తింపు ఇవ్వడం లేదు. ఇటీవల కాలంలో స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలోకి వచ్చిన నయా నాయకులకు ఎమ్మెల్యే పీఠాలు వేస్తూ, దశాబ్దాలుగా కాంగ్రెస్‌నే నమ్ముకున్న సీనియర్లను పూర్తిగా పక్కనబెడు తున్నారు. మండలంలో సొంత పార్టీ నేతలపైనే నిఘా ఉంచుతూ, విభజించు-పాలించు రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారిని మానసికంగా కుంగదీసేలా ప్రవర్తిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు.ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి, ఎమ్మెల్యే అనుచరులు అవినీతి అక్రమాల్లో మునిగితేలుతున్నారు. వారి అక్రమాలకు అడ్డువచ్చిన సీనియర్ నాయకులపై తప్పుడు ప్రచారాలు చేస్తూ రాజకీయంగా తొక్కేసే కుట్రలు చేస్తున్నారు. ఎమ్మెల్యే స్వార్థ రాజకీయాల వల్ల పరిగి మండలంలో కాంగ్రెస్ ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితి వచ్చింది. తక్షణమే ఈ అవమానాలను ఆపకపోతే, నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలు, సీనియర్లకు జరుగుతున్న అన్యాయాలపై కాంగ్రెస్ అధిష్టానానికి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేస్తాం.?మండలంలో కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, అవసరమైతే సీనియర్ నాయకులందరినీ ఏకం చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని యాదయ్య హెచ్చరించారు. ఈ పరిణామాలతో పరిగి కాంగ్రెస్ రాజకీయం ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తంగా మారింది.

కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడు. నిరుపేద ప్రజల భూములను దౌర్జన్యంగా దోచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా, స్థానిక ఎమ్మెల్యే మాత్రం నిజాలను గ్రహించ కుండా అలాంటి అవినీతి పరులను గుడ్డిగా నమ్ముతూ వారికే పెద్దపీట వేయడం అత్యంత బాధాకరం అని యాదయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పార్టీకి వెన్నుము కగా నిలిచిన సీనియర్లను స్థానిక ఎమ్మెల్యే దారుణంగా అవమానిస్తున్నారు. రాత్రనక పగలనక పార్టీ గెలుపు కోసం కష్టపడిన అసలైన కార్యకర్తలను పక్కనబెట్టి, ఇటీవల స్వార్థం కోసం పార్టీలోకి వచ్చిన నయా నాయకులకు ప్రాధాన్యత ఇస్తూ వారి అక్రమాలకు కొమ్ముకాస్తున్నారు. పార్టీ కోసం రక్తం ధారపోసిన వారిపై తప్పుడు ప్రచారాలు చేస్తూ మానసికంగా కుంగదీస్తు న్నారు. విభజించు -పాలించు రాజకీయాలు చేస్తూ సీనియర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారు. ఎమ్మెల్యే స్వార్థ రాజకీయాల వల్ల పరిగి మండలంలో కాంగ్రెస్ ఉనికికే ప్రమాదం ఏర్పడింది. తక్షణమే ఈ అవమా నాలను, అవినీతి ప్రోత్సాహాన్ని ఆపకపోతే, నియోజకవర్గంలో జరుగుతున్న భూకబ్జాలు, అక్రమాలపై కాంగ్రెస్ అధిష్టానానికి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేస్తాం.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి..

- వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి
- 10 వ వార్డులో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి శ్రీకారం




**వికారాబాద్, ఆగస్టు 28 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతగిరిపల్లి 10వ వార్డులో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ?ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు వెంటనే బిఎల్ఓ, ఏఈఆర్ఓ లేదా ఈఆర్ఓలను సంప్రదించాలని ఆయన సూచించారు. ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 2026 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6, చనిపోయిన లేదా నకిలీ ఓటర్ల తొలగింపు కోసం ఫారం-7, చిరునామా, మొబైల్ నంబర్ లేదా ఓటరు కార్డులో సవరణల కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ?ఈ కార్యక్రమంలో డిఆర్ఓ స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్ జైసింహా రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్, జిపిఓ సుధా, వార్డు అధికారి శ్రీకాంత్, బిఎల్ఓలు యాదమ్మ, సునంద, మాజీ కౌన్సిలర్లు రెడ్యా నాయక్, మురళిలతో పాటు అంజయ్య, బాలరాజు, కురువ శీను, భాగయ్య, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

- పోలీసులు, మున్సిపల్ కార్మికులకు రాఖీలు కట్టిన విద్యార్థులు



**షాద్ నగర్, ఆగస్టు 28 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** షాద్ నగర్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక షాద్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి మరియు మున్సిపల్ కార్మికులకు విద్యార్థులు రాఖీలు కట్టి ముందస్తు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. "ఆడపిల్లలను పుట్టనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం" అనే ముఖ్య నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ?ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ సెక్రటరీ వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... విద్యార్థులు ఎల్లప్పుడూ పోలీసుల రక్షణ సేవలను గౌరవిస్తారని, నిరంతరం కష్టపడే వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు. అలాగే సమాజంలో మున్సిపల్ కార్మికులు అందిస్తున్న శ్రమ మరువలేనిదని కొనియాడారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు, పరిసరాల పరిశుభ్రత కోసం మున్సిపల్ కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో కూడా విధుల్లో ఉంటూ ప్రజలకు భద్రత, పరిశుభ్రత కల్పిస్తున్నందున వారి పట్ల సోదరభావాన్ని, కృతజ్ఞతను చాటుకునేందుకే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక అని ఆయన గుర్తుచేశారు. ?ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్, నాయకులు రామ్ చరణ్, శివ, వంశీ, విష్ణులతో పాటు పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి



**పరిగి, ఆగస్టు 28 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 216వ బూత్ వార్డు సభ నిర్వహింపబడింది. ఈ కార్యక్రమానికి భారాస (బీఆర్ఎస్) సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరై, వార్డు సభలో జరుగుతున్న ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో మరియు పరిరక్షించడంలో ప్రతి ఒక్క పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమైనదని స్పష్టం చేశారు. ప్రక్రియపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ సక్రమంగా తనిఖీ చేసి, ఓటు హక్కును భద్రపరుచుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## కన్మన్ కాల్వలో

# కలుషిత నీటి సరఫరా

- గ్రామ పంచాయతీ నిర్లక్ష్యంపై ప్రజల తీవ్ర ఆగ్రహం
- తక్షణమే నీటి ట్యాంక్‌ను శుభ్రం చెయ్యకుంటే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం
- గ్రామస్తుడు బి. లింగయ్య , గ్రామస్తులు





**చౌడాపూర్, ఆగస్టు 28 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంక్ శుభ్రతను పంచాయతీ పాలకవర్గం పూర్తిగా విస్మరించడం వల్ల కుళాయిల ద్వారా తీవ్రంగా కలుషితమైన నీరు సరఫరా అవుతోందని గ్రామస్తుడు బి. లింగయ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటింటికీ వస్తున్న నీరు మురికిగా మారడమే కాకుండా, అందులో పురుగులు, క్రిములు వస్తుండటంతో ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడిందని ఆయన గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యపు తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ?ఈ తీవ్రమైన తాగునీటి సమస్యను ఇప్పటికే పలుమార్లు స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారుల దృష్టికి ప్రత్యక్షంగా తీసుకువెళ్లినప్పటికీ, గ్రామ సమాచార వేదికల ద్వారా మొరపెట్టుకున్నప్పటికీ వారి నుంచి కనీస స్పందన లేకపోవడం పంచాయతీ పాలకవర్గ బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోందని లింగయ్య ఆరోపించారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న అధికారుల ఉదాసీన వైఖరిని ఎంతమాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.?ఇది స్థానిక సర్పంచ్, కార్యదర్శులకు చివరి హెచ్చరిక మాత్రమేనని లింగయ్య పేర్కొన్నారు. తక్షణమే నీటి నిల్వ ట్యాంక్‌ను పూర్తిస్థాయిలో శుభ్రపరిచి, గ్రామస్తుల ఒదరికీ పరిశుద్ధమైన తాగునీరు అందేలా బాధ్యతాయుతమైన చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామ న్నారు. ప్రజా సమస్యను నిర్లక్ష్యం చేస్తున్న సర్పంచ్, కార్యదర్శు లపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు అధికారికంగా నివేదిస్తా మని హెచ్చరించారు.గ్రామ పంచాయతీ పాలనలో జరుగుతున్న నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యంపై మండల స్థాయి ప్రధాన అధికారికి విన్నవిస్తాం. విధుల పట్ల అలసత్వం వహిస్తున్న స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవా లని జిల్లా స్థాయి పర్యవేక్షణ అధికారికి నివేదిస్తాం.ప్రజారోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ఈ సమస్యపై తక్షణ చర్యల కోసం జిల్లా అత్యున్నత అధికారి దృష్టికి తీసుకెళ్తాం. కలుషిత నీటి కారణంగా ఊరిలో భయంకరమైన వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున తక్షణ వైద్య పరీక్షలు, రక్షణ చర్యల కోసం ఆరోగ్య శాఖకు విన్నవిస్తాం.?ప్రజల ప్రాణాలతో ఆడుకునే ఇటువంటి దారుణ ధోరణిని వీడి, అధికారులు వెంటనే మేల్కొని మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని లింగయ్య డిమాండ్ చేశారు.

## పరిగి మున్సిపాలిటీలో ముసాయిదా ఓటర్ల జాబితాపై వార్డు సభలు





**పరిగి, ఆగస్టు 28 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** పరిగి పురపాలక సంఘం ఆధ్వర్యంలో 54-పరిగి నియోజకవర్గ పరిధిలోని ప్రత్యేక సమగ్ర పరిశీలన లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాపై వార్డు సభలు నిర్వహించారు.?పరిగి మున్సిపల్ పరిధిలోని 12, 13, 16, 17, 18 వార్డులలో జరిగిన ఈ సభలలో పురపాలక చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ పాల్గొని ఓటర్ల అభ్యంతరాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఓటరు తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని, పొరపాట్లు ఉంటే వెంటనే సవరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేష్, పిఎసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, పిఎసిఎస్ డైరెక్టర్ చిన్న నర్సిములు, ఎఎమ్‌సి వైస్ చైర్మన్ అయూబ్, కౌన్సిలర్ నరేష్, కో-ఆప్షన్ మెంబర్ ఆనేం ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, రాజేందర్, గణేష్, నాయకులు సర్వర్ అఫ్రోజ్, అబ్దుల్ అజ్గర్, బిఎల్ఓలు, బిఎల్ఏలు, మున్సిపల్ అధికారులు స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# కులకచర్లలో వైభవంగా "ఖేలో ఇండియా సంవాద్"

**- క్రీడల్లో రాణించి దేశానికి పేరు తేలియాడాలి.. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**




?కులకచర్ల, ఆగస్టు 28 ( తెలంగాణ డైలి న్యూస్ ) : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని కులకచర్ల మండల కేంద్రంలోని కరణం పద్మావతి మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో "ఖేలో ఇండియా సంవాద్" వేడుకలు ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా సాగాయి. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విశేషంగా పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ఉన్న యువతను, క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా జీవితంలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడానికి ఎంతగానో తోడ్పడతాయని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రపంచ స్థాయిలో భారతదేశం క్రీడా శక్తిగా ఎదగాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు యువత మానసిక వికాసానికి, ఉత్సాహానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరిసే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ చురుగ్గా పాల్గొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. – క్రీడారంగానికి ప్రాధాన్యత -- జిల్లా అధ్యక్షులు రమేష్అనంతరం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన యువత -- బలమైన భారత్" అనే స్ఫూర్తితో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు ఆటలను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకుని శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరణం ప్రహ్లాద్ రావు, శరత్ కుమార్ రెడ్డి, శంకర్ నాయక్, మాధవ రెడ్డిలతో పాటు పలువురు స్థానిక నాయకులు, కళాశాల అధ్యాపకులు, యువకులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైద్యం పేరుతో మోసం నకిలీ వైద్యుల ఉచ్చులో పడొద్దు





హైదరాబాద్, ఆగస్టు 27: వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. నగరంలో ఇప్పటివరకూ 12 మంది నకిలీ వైద్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. కనీస వైద్య పరిజ్ఞానం, విద్యార్హతలు లేకుండానే వైద్యులుగా చలామణి అవుతూ రోగులకు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, బీపీ, డయాబెటిస్ మందులను విచక్షణారహితంగా ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇష్టారీతిన ఇంజెక్షన్లు, సెలైన్లు ఎక్కించడం ద్వారా రోగుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారని, సరైన వైద్యం అందకపోతే ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.నకిలీ వైద్యుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. క్లినిక్ లేదా ఆసుపత్రి రిసెప్షన్ వద్ద ఖవీఙా జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉందో లేదో పరిశీలించాలని, వైద్యుల బోర్డుపై పేరు, విద్యార్హతలతో పాటు ఖవీఙ రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. వైద్యుడి అర్హతలపై అనుమానం ఉంటే శీఅశ్రీఱఅవ్ఎఎ.ఱఅలోని డాక్టర్ సెర్చ్ ద్వారా వివరాలు పరిశీలించాలని సూచించారు. ఖవీఙ రికార్డుల్లో వివరాలు కనిపించకపోతే వైద్యుడి అర్హతపై అనుమానించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చికిత్సపై సందేహం ఉంటే అర్హత కలిగిన మరో వైద్యుడి వద్ద సెకండ్ ఒపీనియన్ తీసుకోవాలని, నకిలీ వైద్యుల సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సీపీ కోరారు. నకిలీ వైద్యులపై నిఘా, కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# ఓటర్ల జాబితా సవరణ: ఫేక్ డాక్యుమెంట్లపై ఎన్నికల సంఘం గట్టి హెచ్చరిక




హైదరాబాద్, ఆగస్టు 27:తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎవరైనా తప్పుడు పత్రాలు సమర్పిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని, నకిలీ పత్రాలను సమర్పించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన ఆయన స్పష్టం చేశారు.ఓటర్లు సమర్పించే పత్రాలను, డిక్లరేషన్లను అధికారులు స్వతంత్రంగా ధ్రువీకరిస్తారని సీఈఓ కార్యాలయం వెల్లడించింది. ప్రభుత్వ అధికారికి తప్పుడు సమాచారం అందించడం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 217 ప్రకారం శిక్షార్హమని పేర్కొన్నారు. అదేవిధంగా, ఓటర్ల జాబితా సవరణలో తప్పుడు డిక్లరేషన్ ఇస్తే ప్రజాప్రాతినిధ్య చట్టం–1950లోని సెక్షన్ 31 ప్రకారం జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 2 లక్షల మందికి పైగా ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. మొత్తం మీద 92.8 లక్షల మంది ఓటర్లకు నోటీసులు అందజేయనున్నారు. వీరిలో 60.5 లక్షల మంది ఓటర్ల డేటాలో వ్యత్యాసాలు ఉండగా, మరో 32.3 లక్షల మంది వివరాలు 2002 ఓటర్ల జాబితాతో సరిపోలడం లేదని అధికారులు గుర్తించారు.విచారణ సమయంలో ఓటర్లు గానీ, వారి కుటుంబ సభ్యులు గానీ తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలని అధికారులు సూచించారు. ఓటర్లు తమ వివరాల స్థితిని ఆన్‌లైన్‌లో మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి, ఎపిక్ నంబర్ నమోదు చేసి, ఓటీపీ ద్వారా స్వయంగా ధ్రువీకరించుకోవచ్చని వెల్లడించారు.

# 40 ఏళ్లుగా పెరోల్‌పై పరారీ, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా డ్యూటీ - విస్మయం వ్యక్తం చేసిన హైకోర్టు



హైదరాబాద్, ఆగస్టు 27:పెరోల్‌పై విడుదలైన ఒక జీవితఖైదీ 40 ఏళ్లకు పైగా జైలు శిక్షకు దూరంగా ఉండటం పట్ల హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అంతేకాకుండా తన నేర చరిత్రను దాచిపెట్టి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేయడం పట్ల న్యాయస్థానం విస్మయం వ్యక్తం చేసింది. ఈ పరిస్థితి జైళ్ల శాఖలోని లోపాలను ఎత్తిచూపుతోందని పేర్కొంటూ పెరోల్ గడువు ముగిసిన తర్వాత ఖైదీ జైలుకు తిరిగి రాకపోతే తక్షణ చర్యలు తీసుకునేందుకు ఓ టాస్క్?ఫోర్సును ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. అతనికి మూడేళ్ల పాటు పెరోల్ నిరాకరిస్తూ తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోవడానికి ధర్మాసనం నిరాకరించింది.అతణ్ని అధికారులు సంప్రదించలేదు : వీరన్న అనే వ్యక్తిని 40 ఏళ్ల తర్వాత అరెస్టు చేయడాన్ని, ఆ తర్వాత పెరోల్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ అతని భార్య చారమ్మ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు కేసును విచారించిన జస్టిస్ జస్టిస్ టి.మాధవీ దేవి విస్మయం వ్యక్తం చేశారు. వీరన్న 1983 నుంచి మహబూబాబాద్ ప్రాంతంలో నివసిస్తున్నా అధికారులు ఎప్పుడూ అతన్ని సంప్రదించలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. మే 16, 2024న పోలీసులు అతని ఇంటికి వచ్చి అరెస్టు చేశారని, మూడేళ్ల పాటు అతని పెరోల్ హక్కులను రద్దు చేయడం సమంజసం కాదని న్యాయవాది వాదించారు.ఆచూకీ తెలుసుకున్నాక ఖైదీపై చర్యలు : పెరోల్ గడువు ముగిసిన తర్వాత ఆ ఖైదీకి సంబంధించి వరంగల్ రూరల్, మహబూబాబాద్ పోలీసులకు జైలు అధికారులు అనేక లేఖలు రాశారని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు వినిపించారు. అతను చివరిగా ఇచ్చిన చిరునామాతో పాటు సమీప గ్రామాల్లో కూడా అధికారులు అతని కోసం గాలించారని పేర్కొన్నారు. ఖైదీ ఆచూకీ కనుగొన్న తర్వాత తగిన చర్యల్లో భాగంగా మూడు సంవత్సరాల పాటు పెరోల్?పై నిషేధం విధించారని కోర్టుకు తెలిపారు.ఉద్దేశపూర్వకంగానే చేసిన తప్పులా ఉంది : ఖైదీ తన జైలు శిక్షను తప్పించుకుని జీవితంలో అత్యంత కీలకమైన సంవత్సరాలను జైలు బయటే గడిపాడని, అతనికి విధించిన జీవిత ఖైదు శిక్ష ఇంకా ఇప్పటికీ రద్దు కాలేదని ఇరు పక్షాల వాదనల అనంతరం న్యాయమూర్తి స్పష్టం చేశారు. అతను ఉద్దేశపూర్వకంగానే శిక్షను తప్పించుకున్నట్లు కనిపిస్తోందని, అందువల్ల తన మిగిలిన శిక్షను కచ్చితంగా అనుభవించాల్సిందేనని ధర్మాసనం తీర్పు వెలువరించింది.ఇదీ కేసు నేపథ్యం : జూన్ 1983లో ఒక హత్య కేసులో నందుల వీరన్నకు వరంగల్ కోర్టు జీవితఖైదు విధించింది. మొదట అతన్ని చంచల్‌గూడ జైలులో ఉంచారు. కానీ అదే ఏడాది డిసెంబర్‌లో పెరోల్‌పై విడుదల చేశారు. అతని పెరోల్ గడువు 1984 మార్చి 17తో ముగిసినప్పటికీ అతను తిరిగి లొంగిపోలేదు. ఆ తర్వాత అతను ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియమితుడై 2004లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారాన్ని సైతం అందుకున్నాడు.2024 మే నెలలో ఒక ప్రత్యేక టాస్క్?ఫోర్స్ బృందం వీరన్నను అదుపులోకి తీసుకుని జైలు అధికారుల ముందు హాజరుపరిచింది. దీన్ని అనుసరించి హోం శాఖ అతనికి కారణం చూపాలని కోరుతూ షోకాజ్? నోటీసులు జారీ చేసింది. అతని వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో మూడేళ్లపాటు పెరోల్?ను నిరాకరించాలని నిర్ణయించారు. దీన్ని సవాలు భార్య కోర్టును ఆశ్రయించారు.

# పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు. బీఆర్ఎస్ ఫైర్



హైదరాబాద్, ఆగస్టు 27:కడియం శ్రీహరిపై వ్యాఖ్యల నేపథ్యంలో కౌశిక్ రెడ్డికి నోటీసులు కౌశిక్ రెడ్డిని రాజకీయంగా బలి చేసేందుకు కుట్ర జరుగుతోందన్న వేముల ప్రశాంత్ రెడ్డి సీఎం, కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు ఎథిక్స్ కమిటీ పరిధిలోకి రావా? అని ప్రశ్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తెలంగాణ శాసనసభ ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వచ్చిన ఫిర్యాదును విచారించేందుకు ఈ నెల 29న ఉదయం 11 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్–1లో ఎథిక్స్ కమిటీ సమావేశం కానుంది. అయితే, ఈ నోటీసులపై బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఎథిక్స్ కమిటీ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని... కౌశిక్ రెడ్డిని రాజకీయంగా బలిచేసేందుకే ఈ కుట్రలు పన్నుతోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు.శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు దానం నాగేందర్, మందుల సామేల్, వీర్లపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో మాట్లాడిన తీవ్రమైన పదజాలం, అసభ్య సైగల వీడియోలను ఈ సందర్భంగా వేముల ప్రదర్శిం చారు. సభలో సీఎం, అధికార పక్ష నాయకులు చేసిన బెదిరి ంపులు, వ్యాఖ్యలు ఎథిక్స్ కమిటీ పరిధిలోకి రావా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా, కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని స్పీకర్ సిఫార్సు చేసిన సమయంలో అసలు ఎథిక్స్ కమిటీయే మనుగడలో లేదని, అలాంటప్పుడు ఆ అంశాన్ని కమిటీకి ఎలా రెఫర్ చేస్తారని వేముల నిలదీశారు. గత బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్న కడియం శ్రీహరి వైఖరిని మాత్రమే కౌశిక్ రెడ్డి ఆక్షేపించారని, దీనిపై కక్షపూరితంగా వ్యవహరి ంచడం కాంగ్రె స్ మార్క్ రాజకీయాలకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు.

# తెలంగాణను యూపీ అనుకుంటున్నారా.




హైదరాబాద్: బోధన్‌లో ఎంఐఎం నేతలను వేధిస్తున్నారు.. 2028లో మా సత్తా చూపిస్తాం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లను కూల్చివేస్తోంది.. తెలంగాణ ఏమైనా ఉత్తరప్రదేశ్ అనుకుంటున్నారా..? అంటూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఫైర్ అయ్యారు. మజ్లిస్ కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో మాట్లాడిన అసదుద్దీన్ ఒవైసీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బోధన్‌లో ఎంఐఎం నేతలను వేధిస్తున్నారని ఆరోపించారు. 2028 ఎన్నికలు వస్తాయి.. అప్పుడు తమ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా అసదుద్దీన్ తీవ్ర విమర్శలు చేశారు. బుల్డోజర్లతో కూల్చివేతలు చేస్తున్నారు. ఇది తెలంగాణ అనుకుంటున్నారా? ఉత్తరప్రదేశ్ అనుకుంటున్నారా? అంటూ ప్రశ్నించారు.ముస్లిం ఓట్ల తొలగింపునకు కుట్ర: ఓవైసీఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) జరిగిన రాష్ట్రాల్లో ఫామ్ నంబర్–7 ద్వారా ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. ముఖ్యంగా ముస్లిం ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ అనుబంధ సంస్థలు ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయంలో ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.తుది ఓటర్ల జాబితా విడుదలైన తర్వాత ప్రతి ఒక్కరూ తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఓవైసీ సూచించారు.

# వరదల ప్రభావం లేదు.. క్షేమంగా ఉన్నాం




హైదరాబాద్, ఆగస్టు 27:భారీ వరదలతో నేపాల్ పరిసర ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఈ వరదల వల్ల వంద మందికిపైగా మరణించారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇక వందలాది మంది గల్లంతయ్యారు. వారిలో విదేశీయులు కూడా ఉన్నారు. ఆ జాబితాలో భారతీయులు కూడా ఉన్నట్లు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. దీంతో భారత్‌లోని వారి కుటుంబ సభ్యులు తీవ్ర కలత చెందుతున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇప్పటికే రంగంలోకి దిగి వారి ఆచూకీ కోసం చర్యలు చేపట్టింది.

ఈ నేపథ్యంలో టిబెట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి స్పందించారు. ఆయన బుధవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. తాము వరదల్లో చిక్కుకోలేదన్నారు. తాము ఉన్న ప్రాంతంలో వరదల ప్రభావం లేదని తెలిపారు. తామంతా క్షేమంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్ చేరుకుంటామని సతీష్ రెడ్డి చెప్పారు.

# హరీశ్ రావు అరెస్ట్.. కాలినడకన పీఎస్‌కు మాజీ మంత్రి



హనుమకొండ, ఆగస్టు 27: జిల్లాలోని కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీఎన్జీవోలు చేపట్టిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ వాహనం ఎక్కేందుకు మాజీ మంత్రి నిరాకరించారు. కాలినడకనే పోలీస్‌స్టేషన్ వెళ్లారు. కలెక్టరేట్ నుంచి సమీపంలోని పోలీస్ స్టేషన్ వరకూ హరీశ్ రావు కాలినడకన వెళ్లారు. మాజీ మంత్రి అరెస్ట్‌కు నిరసనగా సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు. మాజీ మంత్రిని వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరే కంగా నినాదాలు చేయడంతో సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది. ఉద్యోగులతో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదు: హరీశ్ రావ.కాంగ్రెస్ ప్రభుత్వంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలంటే 15 శాతం కమిషన్ ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం ఉద్యోగులకు మెరుగైన ౹ా=జ ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రభుత్వంలో ఉపముఖ్య మంత్రి భట్టిని కలవాలంటే సెల్‌ఫోన్ కూడా అనుమతి ఇవ్వడం లేదన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసింది ఆరోపించారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు రోడ్డెక్కుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఉద్యోగ సంఘాల నాయకులను రేవంత్ రెడ్డి బెదిరిసు_న్నారని, ఉద్యోగులతో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదని హెచ్చరించారు. టీఎన్జీవో యూనియన్ రాష్ట్ర నాయకులు ఎవరైనా మాట్లాడితే విజిలెన్స్, ఏసీబీ కేసులు పెట్టి ఉద్యోగ సంఘాలను రేవంత్ సర్కార్ బ్లాక్ మెయిల్ చేస్తోందని హరీశ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయని.. అందుకే ఉద్యోగులతో పెట్టుకుంటున్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ తరఫున గళం వినిపిస్తామని చెప్పారు. ఉద్యోగుల గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హరీశ్ రావు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ నిరసన
## కార్యక్రమాల షెడ్యూల్ విడుదల



పార్టీ పరంగా సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 8వరకు ఉండే కార్యక్రమాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 1 నుండి 8 వరకు కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ 1న తెలంగాణ భవన్‌లో ఒక లోగోని ఆవిష్కరించి కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఛార్జ్‌షీట్ నమోదు చేస్తూ ప్రజలకు విడుదల చేస్తాం. సెప్టెంబర్ 2న ఆరు గ్యారంటీల వైఫల్యాలపై నియోజకవర్గ కేంద్రాల్లో ఎక్కడికక్కడ ధర్నాలు, బాకీ కార్డులను పంచడం, 420 ఫీట్ల ఫ్లెక్సీని ప్రదర్శన చేస్తమన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 3న వ్యవసాయ విధ్వంసంపై, 22 ఏ కింద నిషేధిత జాబితా కింద పెట్టిన వ్యవసాయ భూములను నీటిపారుదల రంగం, విద్యుత్, యూరియా, గ్రామీణ ప్రాంతాల్లో రైతు బీమా కొరకు రైతు సదస్సులు, హైదరాబాద్, అర్బన్‌ప్రాంతాల్లో ఎక్కడికక్క ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 4న వృద్ధులు, వికలాంగులు, మహిళలతో సదస్సులు, మహిళలకు రూ.2500 ఇస్తామని ఇవ్వకపోవడం, కేసీఆర్ కిట్ బంద్ చేయడం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌కు మంగళం పాడటం, తులం బంగారం పూర్తిగా ఎగ్గొట్టే కార్యక్రమాలను ఎత్తి చూపుతూ వంటావార్పు ఉంటదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 5న విద్యార్థులు, యువత ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు కోసం నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు, సెప్టెంబర్ 6న ఆదిలాబాద్‌లో సీసీఐ, సింగరేణి ప్రాంత 12 నియోజకవర్గాల్లో నిరసన సదస్సులు, తాగునీరు, వీధి దీపాలు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బస్తీ దవాఖాన సాధనకై ఆటోల ర్యాలీ, పల్లెల విధ్వంసం, పడకేసిన పారిశుధ్యానికి నిరసనగా గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే సెప్టెం బర్ 7న అన్ని జిల్లా , మండల ప్రజావాణి కేంద్రాలలో 420 హామీల అమలుపై వినతి పత్రాల సమర్పణ ఉంటుందన్నారు. సెప్టెంబం 8న 7 రోజుల కార్యక్రమాలపై ప్రెస్ మీట్, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసన కార్యక్రమాలకు సంఘీభావం తెలపడం జరుగుతుందని వెల్లడించారు.

# బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు అరెస్ట్
## పోలీసు స్టేషన్ ఎదుట కార్యకర్తల ధర్నా



**వరంగల్ :** బీఆర్ఎస్ ఎల్పీఉప నేత తన్నీరు హరీష్ రావును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌కుమార్‌తో పాటు పలువురిని హనుమకొండ సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉద్యోగులకు హరీష్ రావు మద్దతు తెలిపారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం సమీపం లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆందోళనకు వెళుతున్నారనే సమాచారంతో లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్, స్పెషల్ పార్టీ పోలీసులు చేరుకున్నారు. ఉద్యోగుల ధర్నాకు సంఘీభావం తెలిపిన తర్వాత హరీష్ రావును అరెస్ట్ చేసే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్త త వాతావరణం నెలకొంది. హరీష్ రావును సమీపంలోని సుబేదారి పోలీసు స్టేషన్ కు కాలినడకన తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు సుబేదారి పీఎస్ కు తరలివచ్చి స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు.

## తెలంగాణలో జనగణనకు గెజిట్ నోటిఫికేషన్




తెలంగాణలో జవఅంబం 2027కు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను మరోసారి ప్రచురించాలని ఆదేశించింది. ఈ మేరకు ఆగస్టు 29న తెలంగాణ గెజిట్‌లో నోటిఫికేషన్ ప్రచురించనున్నారు. జవఅంబం 2027లో భాగంగా ప్రజలకు సంబంధించిన మొత్తం 40 రకాల వివరాల సేకరణకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

**వ్యక్తిగత వివరాల నమోదు**

జనగణనలో భాగంగా ప్రతి వ్యక్తికి సంబంధించిన ప్రాథమిక వివరాలను సేకరించనున్నారు. ఇందులో పేరు, వయస్సు, లింగం, వైవాహిక స్థితి వంటి వివరాలు ఉంటాయి. అలాగే కులం, మతం, ఎస్సీ, ఎస్టీ తదితర వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. విద్యార్హతలు, ఉద్యోగం, వృత్తి తదితర వివరాలను కూడా జనగణనలో నమోదు చేయనున్నారు. ఒక వ్యక్తి ఏ రంగంలో పనిచేస్తున్నారు వారి వృత్తి ఏమిటి వంటి అంశాలను కూడా సేకరించనున్నారు. వలసల

**వివరాలపై ప్రత్యేక దృష్టి**

ప్రజల వలసలకు సంబంధించిన సమాచారాన్ని కూడా జవఅంబం 2027లో నమోదు చేయనున్నారు. వ్యక్తి పుట్టిన ప్రదేశం, ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారు, గతంలో ఎక్కడ నివసించారు వంటి వివరాలను సేకరించనున్నారు. బ్యాంక్ ఖాతాలు, మొబైల్ నంబర్ వంటి వివరాల సేకరణకు కూడా అవకాశం కల్పించారు. అదేవిధంగా ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు పత్రాల వివరాలను నమోదు చేసే అవకాశం ఉంటుందని గెజిట్‌లో పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉందా లేదా అనే వివరాలను కూడా సేకరించాలని గెజిట్‌లో పేర్కొన్నారు.

## వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద భారీగా
## పోలీసుల మోహరింపు బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్



**వరంగల్ :** వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. జిల్లాలో జీవో 97 రద్దు చేయాలని నిరసనలు తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి హరీశ్ రావు వస్తున్న నేపథ్యంలో వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల దగ్గర పోలీసులు భారీగా మోహరించారు. కళాశాలకు వచ్చే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపిస్తున్నారు. 4, 5 కంటే ఎక్కువగా కలిసి వచ్చే విద్యార్థులను అడ్డుకుంటున్నారు. అలాగే వరంగల్, హనుమకొండలో విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు.

ఇప్పటికే ప్రభు త్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలకు వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డిని అడ్డుకుని అక్కడి నుంచి పంపించారు.

## నీటి కుంటలతోనే భూగర్భ జలాల పెంపు
# కలెక్టర్ రాజార్షి షా



**నార్నూర్ :** నీటి కుంటల నిర్మాణంతో భూగర్భ జలాలను పెంపొదించుకోవచ్చని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం గుంజాల గ్రామంలో వాటర్ సెడ్ నాబార్డ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి కుంట ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ను పరిశీలించారుఅనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నీటి కుంటల ఏర్పాటుతో భూగర్భ జలాలు పెంపొందించి రెండు పంటల దిగుబడిని పొందవచ్చని రైతులకు సూచించారు. నీతి అయోగ్‌లో భాగంగా నార్నూర్ ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కిచెన్ గార్డ్ ఏర్పాటుచేసిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్ఞానేశ్వర్. తహసీల్దార్ జాడి రాజా లింగం, డీఎల్‌పీవో ప్రభాకర్, ఎంపీడీవో పుల్లారావు, వాటర్ షెడ్ డీడీఎం రౌత్ ఆఫ్, వ్యవసాయ అధికారి ఆకాష్, ఎంఈవో మనోహర్, డీఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాధిక తది తరులున్నారు.


**వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో కనీస సౌకర్యాలు కరువు**

## ఇబ్బంది పడుతున్న రోగులు



**వరంగల్:** వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కనీస సౌకర్యాలులేకపోవడంతో రోగులు, వారి తరపు బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ చిన్నారి నడుస్తుండగా సెలైన్ బాటిల్ పట్టుకొని ఓ మహిళ నడుస్తున్న దృశ్య ం పరిస్థితికి అద్దంపడుతున్నది. స్టాండ్లు లేక సెలైన్ బాటిల్ గోడకు వేలాడదీయాల్సిన దుస్థితి కొనసాగుతున్నది. అలాగే ఫ్యాన్లు లేక రోగుల బంధువులు ఇంటి దగ్గర నుంచి ఛార్జింగ్ ఫ్యాన్లు తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం అధికారులు ఇప్పటికైనా మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.

## మాజీ మంత్రిహరీశ్ రావు హౌస్ అరెస్ట్



మాజీ మంత్రిహరీశ్‌రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. వరంగల్ జిల్లాలో జీవో 97 రద్దు చేయాలని నిరసనలు తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న హరీశ్ రావును కోకాపేటలోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. కాగా, పాలిటెక్నిక్ పాలిట శాపంగా మారిన జీవో 97 రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులను ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో కలిపేసేందుకు యత్నిస్తోందని విద్యార్థులు మండిపడ్డారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసనలతో హోరెత్తిస్తున్నారు.

# మైనింగ్ ఏడీ బొజ్జ జయరాజ్
## ఇంట్లో ఏసీబీ దాడులు



**జయశంకర్ భూపాలపల్లి :** ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బొజ్జ జయరాజ్ ఇంటిపై వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ లోని బోడుప్పల్, సూర్యాపేట, తాండూర్ లతో పాటు ఆయన పనిచేస్తున్న భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సహా మొత్తం 12 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. భూపాలపల్లి ఏడీ కార్యాలయంలో ప్రస్తుతం ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహిస్తున్నారు. జయరాజ్ ఇటీవలే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న కొందరితో జయరాజ్ కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు గతంలో అనేకసార్లు వెలువెత్తాయి. ఈ వ్యవహారంలో అక్రమంగా ఆస్తులు కూడబెట్టరా. అనే కోణంలో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

**ఏఐసీసీ పరిధిలో కొండా సురేఖ ఎపిసోడ్**

## ఏ నిర్ణయమైనా స్వాగతిస్తాం మహేశ్ గౌడ్

**నిజామాబాద్:** మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమ శిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి
## ఎథిక్స్ కమిటీ నోటీసులు



Sub: TELANGANA LEGISLATIVE ASSEMBLY - COMMITTEE ON ETHICS - Meeting of the Committee on 29th August, 2026 - Intimation - Reg.

I am to inform you that the Meeting of the Committee on Ethics will be held at 11:00 A.M. on Saturday, the 29th August, 2026 in the Committee Hall No.1, Assembly Buildings, Hyderabad to examine the matter referred by the House to the Committee on the unethical behavior of Sri Padi Kaushik Reddy, M.L.A., in the august House on 29.03.2026 against Sri Kadiyam Srihari, a Senior Member and to recommend further necessary action.

I am, therefore, to request you to make it convenient to attend the meeting.

Yours faithfully,
for Secretary to Legislature
Legislative Assembly

Copy to:
1. The Secretary to Legislature (Legislative Council), Telangana Legislative Council, Hyderabad.
2. The P.S. to Hon'ble Chairman, Telangana Legislative Council, Hyderabad.
3. The O.S.D. to Hon'ble Speaker, Telangana Legislative Assembly, Hyderabad.
For favour of information
4. The Special Commissioner, Information and Public Relations, ... with a request to give wide publicity in the Print and Electronic





**హుజురాబాద్:** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై చేసిన వ్యాఖ్యలపై ఈ నెల ఆగస్ట్ 29న అసెంబ్లీ కమిటీ హాల్--1లో ఉదయం 11 గంటలకు ఎథిక్స్ కమిటీ భేటీ కానున్నది. కౌశిక్ రెడ్డిపై వచ్చిన ఫిర్యాదుపై కమిటీ విచారించనున్నది. కాగా, 'ఎథిక్స్ కమిటీ పేరిట కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్షంపై కక్ష సాధింపునకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని బలిచేసేందుకు కుట్రలు చేస్తున్నది' అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. 'నిండు శాసనసభలో బడివే, పండబెట్టి తొక్కుతా, బట్టలూడదీసి కొడుతా, మా దగ్గర కండలు తిరిగినోళ్లున్నరు.. బొర్ల వేసి కొడ్తం.. అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, 'అరేయ్ తోలు తీస్తా, బయట తిరుగనివ్వను' అని దానం నాగేందర్, 'పరికత్తులు లేస్తే మీ తల లు తెగుతయ్.. కత్తులతో కోలాటమా డుతా' అని మందుల సామేల్ బెదిరింపులు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ అసభ్య సైగలు ఎథిక్స్ కమిటీ కిందికి రావా అని సూటిగా ప్రశ్నించారు. వారు మాట్లాడిన మాటలు, చేసిన చేష్టల వీడియోలు చూపుతూ ధ్వజమెత్తారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తనపై చర్చించి చర్యల సిఫార్సుకు ఈ నెల 29న ఎథిక్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటుచేసినట్టు నోటీసు వచ్చిందని, అయితే కౌశిక్ వ్యవహారాన్ని సిఫార్సు చేసిన సమయంలో ఎథిక్స్ కమిటీ మనుగడలో లేదని తెలిపారు. అసలు కమిటీ లేనప్పుడు ఆ వ్యవహారాన్ని ఎలా రెఫర్ చేస్తారని ప్రశ్నించారు. దీనిని బట్టి కక్ష సాధి ంపు చర్యగా అర్థమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కడియం శ్రీహరి అదే ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని కౌశి క్ ఆక్షేపించారని తెలిపారు.

# దారుణం కన్న కొడుకు ముందే తల్లిపై లైంగిక దాడి
# మహిళ ప్రైవేటు పాట్స్ కోసిన దుండగులు



**మక్తల్ :** నిద్రిస్తున్న మహిళపై కన్న కొడుకు ముందే లైంగిక దాడి చేసి సదరు మహిళ ప్రైవేట్ పార్ట్స్ ను కోసి వేసిన ఘటన నారాయణపేట జిల్లా మక్తలపట్టణంలో గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. వివరాల లోకి వెళితే..మక్తల్ పట్టణానికి చెందిన ఓ మహిళ గత కొన్ని సంవత్సర నుండి ఒంటరిగా తన 12 ఏండ్ల కొడుకుతో జీవనం కొనసాగిస్తున్నది. జీవనోపాధికోసం సదరు మహిళ పట్టణంలో నీ ప్రధాన కూడలి తోపాటు, బస్టాండ్ లో బిక్షాటన చేస్తూ జీవిస్తున్నది. గత 10సంవత్సరాలకు పైగా రాత్రి పూట మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం వద్ద తలదాచుకుంటున్నది. ఈ క్రమంలో గురువారం తెల్లవారు జామున ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం వద్ద నిద్రిస్తున్న తల్లి కొడుకుల దగ్గరకు వెళ్లి, తల్లిపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడి చేయడానికి ప్రయత్నించిన క్రమంలో తల్లి కేకలు వేయడంతో నిద్రస్తున్న మహిళా కుమారుడు లేచాడు. తలిపై దాడికి దిగిన ఇద్దరు వ్యక్తులను అడ్డుకొనే ప్రయత్నం చేసినా మద్యం మత్తులో ఉన్న ఆ ఇద్దరు వ్యక్తులు పిల్లవాడిపై దాడికి దిగడంతో భయంతో పరుగులు తీశాడు. ఇద్దరు వ్యక్తులు మహిళపై విచక్షణ రహితంగా లైంగిక దాడికి పాల్పడి అనంతరం మహిళ ప్రైవేట్ పాట్స్ ను కోసి వేసి వెళ్లిపోయారు. మహిళ రక్తపు మడుగులో పడిపోయినా దృశ్యాన్ని తెల్లవారు జామున మక్తల్ మినీస్టేడియం గ్రౌండ్‌లో వాకింగ్ కు వచ్చిన పట్టణ ప్రజలు గమనించి పోలీసులకు సమాచారమందించారు.

మక్తల్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితురాలిని దవాఖానకు తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం
# జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి రావాలని పిలుపు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం అందింది. హర్యానాలోని ప్రముఖ ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి విచ్చేసి విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషిం చడంతో పాటు వారిని ఉద్దేశించి 'డిస్టింగ్విష్డ్ పబ్లిక్ లెక్చర్' ఇవ్వాలని యూనివర్సిటీ కేటీఆర్‌ను ఆహ్వానించింది. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ (డాక్టర్) సి. రాజ్ కుమార్ ఈ మేరకు కేటీఆర్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. కేటీఆర్ రాక, ఆయన ఆలోచనలు, ప్రసంగం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తి, ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. కేటీఆర్‌కు అనుకూలమైన తేదీ, సమయాన్ని బట్టి సెప్టెంబర్, అక్టోబర్ 2026లో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన భారత్‌లోనే తొలి రాజ్యాంగ మ్యూజియం, రైట్స్ అండ్ ఫ్రీడమ్స్ అకాడ మీని సందర్శించాలని కూడా కేటీఆర్‌ను ఆహ్వానించారు. భారత రాజ్యాంగం ఆమో దానికి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఏర్పా టు చేసిన ఈ రాజ్యాంగ మ్యూజియంలో రాజ్యాంగ నిర్మాణ సమయంలో ఎదురైన పోరాటాలు, సవాళ్లు, రాజ్యాంగ నిర్మాతల కృషిని ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. 2009లో స్థాపించిన ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ ప్రస్తుతం దేశంలోని ప్రముఖ బహుళ విభాగాల, పరిశోధనాధారిత విద్యా సంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇక్కడ 16 వేల మందికిపైగా విద్యార్థులు, 1,100 మందికిపైగా పూర్తిస్థాయి అధ్యాపకులు ఉన్నారు. 50కి పైగా దేశాలకు చెందిన అధ్యాపకులు, 160 దేశాలకు చెందిన విద్యార్థులతో అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఈ విశ్వవిద్యాలయం, ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల్లోని 600కుపైగా ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యాలు కలిగి ఉంది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం
# చిత్తశుద్ధితో పనిచేస్తోంది భరత్ మోహన కృష్ణ



**మంగళగిరి:** ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ స్పష్టం చేశారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను వారు స్వీకరించారు. ఈ సందర్భంగా వీరికి ప్రజలు తమ సమస్యలు వివరించారు. వాటిని పూర్తిగా తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుపతిజిల్లాలోని బీఎన్ కండ్రిగ మండలంలో వైసీపీ మాజీ మండల కన్వీనర్ ప్రభుత్వ పోరంబోకు, చెరువులు, కుంటలు, పేదల అసైన్డ్ భూములను ఆక్రమించారని వచ్చిన ఫిర్యాదుపై వారు స్పందించారు. ప్రభుత్వ భూములను కాపాడటంతో పాటు అక్రమాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేలా చూస్తామని వారికి హామీ ఇచ్చారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడులో భూమి హద్దు రాళ్లను తొలగించి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదుపై పూర్తి స్థాయిలో విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వైఎస్సార్ కడప జిల్లా కొండాపురంలో నకిలీ డీకేటీ పట్టాలతో భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ మామిడి తోటను ధ్వంసం చేశారన్న ఫిర్యాదుపై వాస్తవాలను పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. కర్నూలు జిల్లా పందిపల్లెకు చెందిన చంద్రశేఖర్ కుటుంబం ఆస్తిలో తన వాటా దక్కకుండా అన్నలు మోసం చేశారంటూ ఇచ్చిన అర్జీని వారు పరిశీలించారు. న్యాయపరంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. తెనాలిలో ప్రైవేట్ స్థలాలతో పాటు పంట కాలువను ఆక్రమించి ప్లాట్లుగా విక్రయించారన్న ఫిర్యాదుపై సంబంధిత రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి సమస్యను పరిశీలిస్తామని పేర్కొన్నారు. అలాగే మహిళా వేధింపులు, బెదిరింపులు, భూహద్దుల వివాదాలు, లారీ కొనుగోలు వ్యవహారంలో ఆర్థిక నష్టం వంటి సమస్యలపై వచ్చిన అర్జీలను కూడా సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి టీజీ భరత్, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ వివరించారు. పింఛన్లు, రేషన్, ఇళ్ల నిర్మాణం, వైద్యం, ఉద్యోగాలు, ఆర్థిక సహాయం కోరుతూ వచ్చిన వినతులను కూడా పరిశీలించి అర్హులకు ప్రభుత్వ పథకాలు, సేవలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ప్రజల సమస్యలను వినడమే కాకుండా.. వాటికి పరిష్కారం చూపించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి టీజీ భరత్, మన్నవ మోహనకృష్ణ స్పష్టం చేశారు.

# ప్రకృతి విపత్తు కంటే అతి పెద్ద విపత్తు
## గొడ్డలి పార్టీ అచ్చెన్నాయుడు



**విశాఖపట్నం:** ఈరోజు రాష్ట్రంలో వ్యవసాయం దెబ్బతినడానికి వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగనే కారణమని వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఆ రోజు ప్రాజెక్టులు కొనసాగించి ఉంటే.. నేడు ఎల్ నినో వచ్చినా సరే ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదన్నారు. గురువారం విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తు కంటే అతి పెద్ద విపత్తు గొడ్డలి పార్టీ అని అభివర్ణించారు. ఎల్ నినో కంటే పెద్ద విపత్తు వైఎస్ జగన్ అని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టులు గాడిలో పెట్టామని తెలిపారు. ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్.. తన పాలనను గుర్తుపెట్టుకోకుండా మాట్లాడడం బాధగా ఉందన్నారు. ఎల్ నినో పట్ల రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు. రైతుల పట్ల ప్రేమ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని వైసీపీ అధినేత జగన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. సభలో అన్నింటికీ సమాధానాలు చెబుతామని పేర్కొన్నారు.

అసెంబ్లీకి వస్తే ఐదేళ్లలో చేసిన అన్యాయాలను నిలబెట్టి.. చెబుతామంటూ జగన్‌కు స్పష్టం చేశారు. క్రిమినల్ ముసుగులో ఓ రాజకీయ పార్టీ పెట్టడం వల్ల ఇలా ఉన్నాడని.. లేకుంటే ఎక్కడ ఉండే వాడో కూడా తెలియదని జగన్‌ను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. రెడ్ బుక్ ఇంప్లిమెంట్ చేస్తే.. ఎవరైనా ఉంటారా? అని వైసీపీ అధినేతను సూటిగా ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. తమ వద్ద కక్ష సాధింపులు ఉండవని కుండబద్దలు కొట్టారు. వైసీపీ బలహీన వర్గాలపై దమనకాండకు దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. ఆయన మాయ మాటలు బీసీలు నమ్మరని అన్నారు. బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్‌ని తగ్గించింది జగన్మోహన్ రెడ్డి అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టీడీపీలో బీసీలకు స్వేచ్ఛ ఉందని అన్నారు. కానీ వైసీపీలో బీసీలకు స్వేచ్ఛ అని వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. ప్రస్తుతం తాము బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని చూస్తే.. దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ జగన్‌పై అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను భయపెట్టి, ఏకగ్రీవం చేసుకున్నారని విమర్శించారు. ఇప్పుడు ఏకగ్రీవాలు అయితే సీట్లు ఇవ్వనంటూ భయపెడుతున్నారని ఆరోపించారు. తిరిగి సాఫీగా జరిగితే తామే గెలుస్తామని వైఎస్ జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అచ్చెన్నాయుడు తెలిపారు. గొడ్డలి పార్టీ అధినేత ప్రతి పది రోజులకు ఓ సారి ప్రెస్ మీట్ పెట్టి అబద్ధాలను అలవోకగా చెప్పేస్తున్నాడంటూ మంత్రి అచ్చెన్నాయుడు వ్యంగ్యంగా అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. అయినా దీనిని జగన్ ఆపడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. కూటమి పార్టీపై బురద చల్లడం జగన్‌కు అలవాటుగా మారిపోయిందని విమర్శించారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు చెప్పే అబద్ధాలను ఎవరైనా నమ్ముతారేమోనని.. ప్రజలకు వాస్తవాలు చెప్పేందుకే తాము ముందుకు వస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

# మంగళగిరికి అమరావతి నుంచే
## తాగునీరు మంత్రి నారాయణ



**అమరావతి:** మంగళగిరికి రాజధాని అమరావతి నుంచి తాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకారించిందని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 65వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న వివిధ పరిపాలన అనుమతులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. ఆ వివరాలను మంత్రి నారాయణ వివరించారు. 06.01.2026 ముందు వరకూ లోన్లు తీసుకున్న రెండో దశ భూసమీకరణ రైతులకు కూడా రుణ మాఫీ వర్తింప చేసేందుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారని మంత్రి నారాయణ వివరించారు. రూ.596 కోట్లతో లైబ్రరీ, కన్వెన్షన్ సెంటర్‌కు ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి చెప్పారు. మొత్తం రూ.1,430 కోట్లతో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు ఆమోద ముద్ర వేసినట్లు తెలిపారు.

ఎల్‌పీఎస్ రోడ్లను సీసీకి బదులు బీటీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 29 గ్రామాల లే ఔట్ రోడ్లు బీటీగా మార్చేందుకు అనుమతులు ఇచ్చినట్లు ఆయన వివరించారు. డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు కూడా అంగీకారం తెలిపామని అన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఐవోసీఎల్ గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి ఆమోదం తెలిపినట్లు మంత్రి నారాయణ తెలిపారు.

# అమరావతిలో ఆక్టేవ్ వీఐటీ
## ఏపీ మధ్య అవగాహన ఒప్పందం



**అమరావతి:** అమరావతిలోని వీఐటీ–ఏపీ విశ్వవిద్యాలయం, ఆక్టేవ్ సంస్థ మధ్య రెండేళ్ల అవగాహన ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్‌సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ వంటి రంగాల్లో విద్యార్థులకు పరిశ్రమ ఆధారిత శిక్షణను అందించడమే ఈ భాగస్వామ్య ప్రధాన ఉద్దేశం. ఈ ఒప్పందంలో భాగంగా ఆక్టేవ్‌కు చెందిన మెంటర్లతో కలిసి విద్యార్థులు ప్రాజెక్టులను రూపొందించనున్నారు. ప్రతి ప్రాజెక్టులో ఒక ప్రొఫెసర్‌తో పాటు నలుగురు విద్యార్థులు, ఇద్దరు మెంటర్లు ఉండనున్నారు. ప్రతి ప్రాజెక్టును మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళికను రూపొందించారు. అలాగే మీకు సంబంధించిన పాఠ్యాంశాలపై వీఐటీ–ఏపీకి ఆక్టేవ్ సంస్థ సూచనలను అందించనుంది. విద్యార్థుల నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేందుకు హ్యాకథాన్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, కెరీర్ అవకాశాలకూ ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి.

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దడమే ఈ అవగాహన ఒప్పందం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# నేపాల్ వరదల్లో గల్లంతైన చిక్కుకున్న
# ఏపీ యాత్రికుల వివరాలు ఇవే




**నేపాల్:** మెరుపు వరదల కారణంగా నేపాల్‌లో చిక్కుకున్న, గల్లంతైన ఏపీ యాత్రికుల వివరాలను ఏపీ అధికారులు భారత రాయబార కార్యాలయానికి అందజేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. చొప్పరపు రమేశ్‌బాబు (53). ఆగస్టు 26 ఉదయం 8:13 గంటలకు చైనా సరిహద్దు ఇమ్మిగ్రేషన్ వద్ద చివరిసారిగా గుర్తించారు. రిచా టూర్స్ ద్వారా అత్యవసరంగా ఆచూకీ కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. అన్నందేవర వెంకట్రామ్ (52) ఆగస్టు 25 రాత్రి రసువాటిమురే (టిబెట్ సరిహద్దు ప్రాంతంలో చివరిసారిగా గుర్తించారు. అన్నందేవర ఆనాఘ (49) ఆగస్టు 25 రాత్రి రసువాటిమురే ప్రాంతంలో చివరిసారిగా గుర్తించినట్లు సమాచాం ం.బాల సుబ్రహ్మణ్యం గల్లంతైనట్లు సమాచారం. ప్రస్తుతం ఆచూకీ తెలియదు. అత్యవసర గాలింపు కొనసాగుతోంది. శశికుమార్ అట్లూరి – – చైనాలోని గ్యిరోంగ్ ఇమ్మిగ్రేషన్ కార్యాలయం వద్ద చివరిసారిగా గుర్తించినట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న ప్రాంతాన్ని నిర్ధారించాల్సి ఉంది. రాజ్యలక్ష్మి నిమ్మగడ్డ -- గ్యిరోంగ్ ఇమ్మిగ్రేషన్ కార్యాలయం వద్ద చివరిసారిగా గుర్తించినట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న ప్రాంతాన్ని నిర్ధారించాల్సి ఉంది. భాస్కర్ శాస్త్రి సహా మరో ముగ్గురు -- సురక్షితంగా ఉన్నప్పటికీ అక్కడే చిక్కుకుపోయారు. తరలింపు చర్యలు, వ్యక్తిగత వివరాల సేకరణ అవసరం. అపర్ణ కాకాని -- ఆగస్టు 26 సాయంత్రం వరకు క్షేమంగా ఉన్నట్లు సమాచారం. ఆమె పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# ఏబీఎన్ ఎఫెక్ట్ పంచదార్ల కొండల్లో గ్రావెల్ క్వారీ లీజు రద్దు చేసిన ప్రభుత్వం



**అమరావతి:** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్‌తో అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పంచదార్ల కొండల్లో గ్రావెల్ క్వారీ లీజుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొండలపై మైనింగ్ లీజును పూర్తిగా రద్దు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విజయ్ కుమార్ నాయుడు దాసమన్నికి ఇచ్చిన 2.153 హెక్టార్ల క్వారీ లీజు రద్దుకు అనుమతి ఇచ్చింది. 14.05.2036 వరకు ఈ క్వారీ లీజు అమలులో ఉందని.. కానీ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా దీనిని రద్దు చేస్తున్నట్టు జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. పంచదార్ల కొండలపై మైనింగ్ కార్యకలాపాలకు ఇక అనుమతి లేదని ఏపీ ప్రభుత్వం తెలిపింది. రాంబిల్లి మండలం పంచదార్ల పుణ్యక్షేత్ర కొండలను ఇకపై నో మైనింగ్ జోన్‌గా ప్రకటించింది. గనుల తవ్వకాలతో పంచదార్ల ప్రాంత పర్యావరణ, పురావస్తు, జల వనరులు, ఆధ్యాత్మిక ప్రాధాన్యతకు ముప్పు ఉందని ప్రభుత్వానికి అధికారులు నివేదిక అందజేశారు. మైనింగ్‌పై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పలు శాఖల అధికారులతో సంయుక్తంగా ఈ కొండలపై తనిఖీలు నిర్వహించారు. 6వ జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సిఫార్సుల మేరకు కూటమి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణం, భూగర్భ జలాలు, పురావస్తు, మతపరమైన ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోలో వివరించింది. ఇకపై పంచదార్ల కొండల్లో ఎలాంటి మైనింగ్ అనుమతులు ఇవ్వొద్దని ప్రభుత్వం నిర్ణయించింది. తదుపరి చర్యలు చేపట్టాలని మైన్స్ అండ్ జియాలజీ శాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పంచదార్ల కొండల మైనింగ్‌పై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వరుస కథనాలు వెలువరించింది. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# దేశంలో క్రీడలకు కొత్త దిశ చూపిన ఘనత
## ప్రధాని మోదీది కేంద్ర మంత్రి పెమ్మసాని



**న్యూఢిల్లీ:** దేశంలో క్రీడలకు కొత్త దిశ చూపిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. 2014 తర్వాత క్రీడా రంగంలో వ్యవస్థీకృత సంస్కరణలు జరిగాయని వివరించారు. ప్రతిభ గుర్తింపు, యాంటీ డోపింగ్ చట్టాలతో క్రీడలకు ఊతం లభించినట్లు అయిందన్నారు. గుంటూరులో రూ.14 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. క్రీడా బడ్జెట్‌లో కేటాయింపులు రూ.2 వేల నుంచి రూ.4 వేల కోట్లకుపైగా పెంచినట్లు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో రూ.25 వేల కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పెమ్మసాని పేర్కొన్నారు. ఒలింపిక్ స్థాయి శిక్షణా కేంద్రాల ఏర్పాటే కేంద్ర ప్రభుత్వ విజన్‌కు నిదర్శనమని అన్నారు. 2030 కామన్వెల్త్, 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా కేంద్రం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. యువతతో సంభాషణ ద్వారా వారి అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గత పదేళ్లలో భారత్ పతకాల పెరుగుదలకు యువతలో పెరిగిన ఆత్మవిశ్వాసమే కారణమని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివరించారు.

# క్యాడర్ చేజారిపోకుండా ఉండేందుకే
## ఊహాజనిత వ్యాఖ్యలు జగన్‌పై మంత్రి ఫైర్




**అమరావతి :** మాజీ సీఎం జగన్ వ్యవహార శైలితో వైసీపీ నాయకులతో పాటు క్యాడర్ కూడా విసిగిపోయి ఉన్నారని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. క్యాడర్ చేజారకుండా ఉండేందుకే వారి తృప్తి కోసం జగన్ కొన్ని ఊహాజనిత కామెంట్లు చేస్తున్నారని విమర్శించారు. బెంగళూరులో చల్లదనం వల్ల నిన్నటి వరకూ జగన్‌కు ఎల్‌నినో ప్రభావం తెలియలేదా అంటూ సెటైర్ విసిరారు. ఎక్కువ కాలం బెంగళూరులో ఉంటున్నందున రాష్ట్ర పరిస్థితులపై జగన్ అవగాహన కోల్పోతున్నారన్నారు. శంకుస్థాపన చేసిన స్టీల్ ప్లాంట్‌కే మళ్లీ మళ్లీ శంకుస్థాపన చేయటం తప్ప రాయలసీమకు వైసీపీ అధినేత ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. విధ్వంసంతో 5 ఏళ్ల పాలన జగన్ సాగిస్తే, పునర్నిర్మాణంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని చెప్పారు. అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిషేధిత సంస్థల మాదిరి జగన్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం 5 ఏళ్లలో పోలవరం పూర్తి చేసి ఉంటే, ఎల్‌నినో ప్రభావం ఇంత ఉండేది కాదన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్‌పై ఐటీ ఫోకస్
## ఆ సొత్తు మూలాలపై ఆరా

**అమరావతి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఆదాయపు పన్నుశాఖ(ఐటీ) రంగంలోకి దిగింది. ఈ కుంభకోణంలో కొల్లగొట్టిన సొత్తు మూలాలపై ఐటీ ఆరా తీస్తోంది. మనీ ట్రయల్ వివరాల కోసం హైదరాబాద్‌లో సిట్, ఈడీ అధికారులతో ఐటీ అధికారులు సమావేశమయ్యారు. డొల్ల కంపెనీల ద్వారా భారీగా నగదు మళ్లించినట్లు దర్యాప్తులో వెల్లడైన విషయం తెలిసిందే. దుబాయ్ సహా పలు దేశాలకు సొమ్మును తరలించినట్లుగా విచారణలో గుర్తించారు. ఈ క్రమంలో ఏ ఏ కంపెనీల ద్వారా సొత్తు మళ్లించారనే దానిపై ఐటీ ఆరా తీస్తోందినిధులు ఎక్కడికి చేరాయనే అంశంపైనా ఐటీ వివరాలను సేకరించనుంది. విదేశాలకు, బినామీ సంస్థలకు సొమ్మును ఎలా తరలించారనే దానిపై దృష్టిసారించింది. నిందితులు, డొల్ల కంపెనీలు, బ్యాంకు ఖాతాల వివరాలను ఆదాయపు పన్నుశాఖ అధికారులు తీసుకున్నారు.

ఏపీ మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉన్న ఇతర వ్యక్తుల వివరాలను సేకరించనున్నారు. సిట్, ఈడీ నుంచి సేకరించిన సమాచారంపై తదుపరి చర్యలకు ఐటీ సిద్ధమైనట్లు తెలుస్తోంది.


# అవి దేశ సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివి
# రక్షణ మంత్రి రాజ్‌నాథ్



**భారత్:** యుద్ధ ట్యాంకులు దేశ సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. డ్రోన్‌లు , క్షిపణుల పాత్ర పెరుగుతున్నప్పటికీ భూతల దాడుల్లో యుద్ధ ట్యాంకులు కీలకమని తెలిపారు. అవి శత్రువులపాలిట సింహస్వప్నంలా నిలుస్తా యని, యుద్ధక్షేత్రంలో సైనికుల మనోధైర్యాన్ని పెంచుతాయని చెప్పారు.కార్య నిర్వాహక ప్రభుత్వ సేవలను తెలుసుకోవడంమధ్యప్రదేశ్‌లోని 'వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పూర్' లో టీ-సిరీస్ యుద్ధ ట్యాంకుల మరమ్మతుల కోసం రూ.4 72 కోట్ల వ్యయం తో నిర్మించనున్న కేంద్రానికి శంకుస్థాపన చేసిన అనంతరం రాజ్‌నాథ్ ప్రసంగించారు. అత్యంత శక్తిమంతమైన సై న్యం కలిగిన దేశాల్లో భారత్ ఒకటని అన్నా రు. డ్రోన్‌లు, క్షిపణులు, ఇతర అధునాతన సాంకేతికతలతో యుద్ధం తీరు వేగంగా మారుతోందని చెప్పారు.

అంతమాత్రాన ట్యాంకులు ప్రాధాన్యం కోల్పోయాయని కాదని చెప్పారు.రణరంగంలో ఒకే వ్యవస్థపై ఆధా రపడకుండా సమష్టి సామర్థ్యం కలిగి ఉండ టం అవసరమని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. డ్రోన్‌లు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థ లతోపాటు ఆధునిక ట్యాంకులూ ముఖ్యమేనని చెప్పారు. భూతల దాడుల్లో టీ-72, టీ-90 ట్యాంకులు ఎంతో కీలకమని దేశ సరిహ ద్దుల్లో అవి ఉక్కు గోడలా నిలుస్తాయి. కొత్తగా ఏర్పాటు చేయనున్న కేంద్రంలో ఏటా 80 ట్యాంకులకు మరమ్మతులు చేయొచ్చు' అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# అమెరికాలో మోహన్ భగవత్ ఈవెంట్
## ఆర్గనైజర్లకు ఎక్స్ షాక్ అకౌంట్ సస్పెండ్



**అమెరికా:** అమెరికాలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పర్యటన చుట్టూ వివాదం కొనసాగు తోంది. ఇప్పటికే ఈ పర్యటనను న్యూయార్క్ మేయర్ మామ్దాని వ్యతిరేకించగా, అనేక ఇస్లామిక్ సంఘాలు కూడా వ్యతిరేకిస్తున్నాయి. తాజాగా మోహన్ భగవత్ ఈవెంట్‌ను ఏర్పాటు చేసిన సంస్థకు సోషల్ మీడియా సంస్థ ఎక్స్ షాకిచ్చింది. ఈ సంస్థ ఎక్స్ అకౌంట్‌ను సస్పెండ్ చేసింది.అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్ (ఏహెచ్ఈఏడీ) సంస్థ న్యూయార్క్ నగరంలోని మ్యాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లోని ఇన్ఫోసిస్ థియేటర్‌లో మోహన్ భగవత్‌తో 'యూనివర్సల్ వన్‌నెస్' అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ నెల 29న ఈ సదస్సు జరగాల్సి ఉంది. దీనికి దాదాపు 5,000 మంది హాజరవుతారు. అయితే, మోహన్ భగవత్ పర్యటనను న్యూయార్క్ మేయర్‌తోపాటు అక్కడి ముస్లిం సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసున్నాయి.అయితే, ఈ కార్యక్రమానికి అమెరికాకు చెందిన పలువురు సెలబ్రిటీలు మద్దతు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్ అగ్రనేతలు సమర్థిస్తున్నారు. ఇది బహిరంగ స్వేచ్ఛ, చర్చ, పరస్పర గౌరవం అనే స్ఫూర్తితో జరుగుతున్న కార్యక్రమం అని ఆర్‌ఎస్‌ఎస్ వ్యాఖ్యానించింది. అన్ని వర్గాల వారు, విభిన్న సంస్కృతుల వారు, బహుముఖ విశ్వాసం కలవారెవరైనా ఈ కార్యక్రమానికి హాజరు కావొచ్చని ఆర్‌ఎస్‌ఎస్ స్పష్టం చేసింది. తమ సంస్థ సిద్ధాంతాలను అర్థం చేసుకునేందుకు కూడా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని వివరించింది.అయితే, కార్యక్రమానికి రెండు రోజుల ముం దు ఏహెచ్ఈఏడీ సంస్థ ఎక్స్ అకౌంట్ సస్పెండ్ కావడం సంచలనం కలిగిస్తోంది.

# గ్రామస్తులపై చిరుత దాడి ఒకరు మృతి నలుగురికి గాయాలు





**జైపూర్:** ఒక గ్రామానికి చెందిన ప్రజలపై చిరుత దాడి చేస్తున్నది. ఈ సంఘటనల్లో ఒకరు మరణించారు. నలుగురు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఆ చిరుతను పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఉమర్దా ఖేడా గ్రామంలో ఒక చిరుత సంచరిస్తున్నది. 18 గంటల వ్యవధిలో ఐదుగురు గ్రామస్తులపై దాడి చేసింది. బుధవారం నలుగురు గ్రామస్తులు ఇరుకైన దారిలో కలిసి నడుస్తుండగా అకస్మాతుగా ఒక చిరుత పొదల నుంచి బయటకు వచ్చింది. ఆ గుంపులో ముందు నడుస్తున్న కాలూతో పాటు మరికొందరిపై అది దాడి చేసింది. గ్రామస్తులు రాళ్లతో దాడి చేయడంతో ఈడ్చుకెళ్తున్న కాలూను వదిలి పారిపోయింది.కాగా, దీనికి ముందు ఆ చిరుత ఒక వ్యక్తిపై దాడి చేయగా అతడి భుజానికి గాయమైంది. ఒక మహిళపై కూడా దాడి చేసింది. 45 ఏళ్ల లోగ్రి బాయి కేకలు వేసింది. సహాయం కోసం గ్రామస్తులను ఆమె పిలవడంతో అది పారిపోయింది. గాయపడిన ఆ మహిళతో పాటు 60 ఏళ్ల జగ, 20 ఏళ్ల హితేష్, 40 ఏళ్ల కాలూ కూడా మహారాణా భూపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.మరోవైపు మంగళవారం సాయంత్రం 45 ఏళ్ల లోగర్ లాల్ మీనాపై ఆ చిరుత దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన అతడ్ని మహారాణా భూపాల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మరణించాడు.అయితే చిరుత సంచారం, వరుస దాడులతో ఉమర్దా ఖేడా గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. దానిని పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగారు. పలు చోట్ల బోనులు ఏర్పాటు చేశారు. చిరుత కదలికలను పర్యవేక్షించేందుకు కెమెరాలను కూడా అమర్చారు. భిందర్, కురాబాద్, ఉదయపూర్, పరిసర ప్రాంతాల అటవీ సిబ్బందిని ఈ ప్రాంతంలో మోహరించారు.గ్రామస్తులు ఒంటరిగా తిరుగవద్దని, రక్షణ కోసం కర్రలు పట్టుకుని గుంపులుగా ప్రయాణించాలని అటవీ శాఖ అధికారి సూచించారు. పిల్లలతో పాటు కొం దరు గ్రామస్తులను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు వెల్లడించారు.

# ఆయన బతికే ఉన్నా తీవ్ర గాయాలతో
# ఉన్నారు డొనాల్డ్ ట్రంప్



**ఇరాన్** ఇరాన్ తో జరుగుతున్న యుద్ధం త్వరలోనే ముగియనుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తీవ్రంగా గాయపడినప్పటికీ, ఇంకా ప్రాణాలతోనే ఉన్నారని పేర్కొన్నారు. ఒక కన్జర్వేటివ్ బ్రాడ్‌కాస్టర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ విషయాలను వెల్లడించారు.'ఆయన బతికే ఉన్నప్పటికీ చాలా తీవ్రంగా గాయపడ్డారు. ఆయన శరీరం ఎడమవైపు భాగం, చేయి, కాలు మొత్తం దెబ్బతిన్నాయి" అని ట్రంప్ తెలిపారు. అయితే తన వ్యాఖ్యలకు ఆయన ఎలాంటి ఆధారాలు చూపలేదు. ఇరాన్ అధికారులు ఇప్పటికీ నిర్ణయాల కోసం ఖమేనీని సంప్రదిస్తున్నారని, ఇది ఆయన బతికే ఉన్నారనడానికి నిదర్శనమని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికా సైనిక చర్యల్లో భాగంగా రాత్రికి రాత్రే ఇరాన్‌కు చెందిన 22 బోట్లను ధ్వంసం చేశామని ట్రంప్ ప్రకటించారు.'మా నేవీ, సైన్యం అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఈ యుద్ధంలో త్వరలోనే మేం పెద్ద విజయం సాధించబోతున్నాం" అని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఇరాన్ ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎందుకు నిరసనలు చేయడం లేదని అడుగగా.. అక్కడ నిరసనకారులపై కాల్పులు జరపడానికి సైన్యం, స్నిఫర్లు సిద్ధంగా ఉన్నారని, అందుకే వారు బయటకు రావడం లేదని బదులిచ్చారు. ఇరాన్ నావికాదళం, వాయుసేన పూర్తిగా నాశనమయ్యాయని, ఆ దేశం చాలా బలహీనపడిందని ట్రంప్ పేర్కొన్నారు

# మరాఠీ రాని ట్యాక్సీ డ్రైవర్లకు మహారాష్ట్ర ప్రభుత్వం
# గుడ్‌న్యూస్ ఏడాదిపాటు గ్రేస్ పీరియడ్



**మహారాష్ట్ర :**మహారాష్ట్ర లోని మరాఠీ రాని ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. మరాఠీ భాష నేర్చుకునేందుకు ఏడాది గ్రేస్ పీరియడ్ విధించింది. అంటే, మరాఠీ రాకపోయినా ఏడాదిపాటు డ్రైవర్లుగా కొనసాగవచ్చు. ఏడాదిలోపు మరాఠీ భాష నేర్చుకోవాలి. మహారాష్ట్రలో ఆటోలు, కార్లు నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా మరాఠీ నేర్చుకోవాల్సిందే అంటూ ఇటీవల అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ముఖ్యంగా ఆప్ బేస్డ్ డ్రైవర్లు మరాఠీ నేర్చుకోవడాన్ని తప్పనిసరి చేసింది. మరాఠీ రాకుంటే వారికి అనుమతులు రద్దు చేస్తామని, రాష్ట్రంలో వాహనాలు నడపడానికి అనుమతివ్వబోమని తెలిపింది. దీనిపై మరాఠీ యేతర డ్రైవర్ల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వారు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ నిర్ణయం పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించేలా ఉందని, ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా ఆదేశించాలని కోరుతూ పిల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరుగుతోంది.ఇదే సమయంలో రాష్ట్రంలోని ఆటో రిక్షా, ట్యాక్సీ డ్రైవర్ల అసోసియేషన్ సభ్యులు తాజాగా సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ను కలిశారు. తమకు మరాఠీ నేర్చుకునేందుకు మరికొంత సమయం ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన సీఎం వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. మరాఠీ రాని క్యాబ్ డ్రైవర్లు, ఆటో రిక్షా డ్రైవర్లకు ఏడాదిపాటు గ్రేస్ పీరియడ్ విధించారు. ఈ ఏడాదిలోపు వారు తప్పనిసరిగా మరాఠీ నేర్చుకోవాలి. ఇప్పటికే మరాఠీ కోర్స్ పూర్తి చేసిన వారికి ఇటీవలే ప్రభుత్వం సర్టిఫికెట్లు జారీ చేసింది.

# ఫిర్యాదు కోసం తర్వాత రావాలన్న గర్భిణి మహిళా పోలీస్
# ఐరన్ రాడ్‌తో వచ్చి ఆమెపై దాడి చేసిన వ్యక్తి



**బెంగళూరు:** గర్భవతి అయిన ఒక మహిళా కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్‌లో ఒంటరిగా ఉన్నది. ఒక వ్యక్తి ఫిర్యాదు కోసం అక్కడకు వచ్చాడు. సిబ్బంది లేకపోవడంతో తర్వాత రావాలని ఆమె చెప్పింది. ఆగ్రహించిన అతడు ఒక రాడ్ పట్టుకుని వచ్చి ఆ మహిళా పోలీస్ తలపై పలుమార్లు కొట్టాడు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. ఆగస్ట్ 16న ఉదయం 5.30 గంటల సమయంలో ఒక వ్యక్తి ఫిర్యాదు కోసం మెజెస్టిక్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో గర్భవతి అయిన మహిళా కానిస్టేబుల్ శిల్ప మాత్రమే అక్కడ ఉన్నది. ఫిర్యాదు స్వీకరించడానికి వేరే సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆ వ్యక్తిని తర్వాత రమ్మని ఆమె కోరింది.కాగా, ఆ వ్యక్తి రైల్వే పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లిపోయాడు. అయితే కొద్దిసేపటికే ఐరన్ రాడ్‌తో తిరిగి వచ్చాడు. రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఒంటరిగా ఉన్న మహిళా కానిస్టేబుల్ శిల్పపై అతడు దాడి చేశాడు. ఐరన్ రాడ్‌తో ఆమె తలపై పలుమార్లు కొట్టాడు.మరోవైపు గర్భవతి అయిన మహిళా కానిస్టేబుల్ శిల్ప ఈ దాడిలో తీవ్రంగా గాయపడింది. దీంతో ఆమెను చికిత్స కోసం తొలుత మణిపాల్ ఆసుపత్రికి, ఆపై సుగుణ ఆసుపత్రికి తరలించారు. ఆ మహిళా పోలీస్ వైద్య పర్యవేక్షణలో ఉన్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆ నిందితుడిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు వెల్లడించారు.

# నేపాల్‌కు మూడు రోజుల్లో పొంచి ఉన్న
# మరో భారీ ముప్పు చైనా హెచ్చరిక



**నేపాల్:** ఇప్పటికే ఆకస్మిక వరదలతో భారీగా దెబ్బ తిన్న నేపాల్‌కు ఇప్పుడు మరో ముప్పు పొంచి ఉంది. మరో 72 గంటల్లోగా (3 రోజుల్లో) బ్యారియర్ సరస్సు పొంగి పొర్లి, వరద ముం చెత్తే అవకాశం ఉందని నేపాల్‌ను చైనా హెచ్చరించింది. ఈ సరస్సు నేపాల్ సరిహ ద్దులో చోచెన్ ఖోలా-పురెపు టాంగ్పో నదుల మధ్య ఉంటుంది. రెండు నదుల మధ్య ఉన్న బ్యారియర్ సరస్సు ఉప్పొంగే అవకాశం ఉందని చైనా హెచ్చరించింది.ఈ మేరకు చైనా జల వనరుల మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటన చేసింది. దీని ప్రకారం.. ఈ సరస్సు గురువారం ఉదయానికి 2 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటి సామర్థ్యం కలిగి ఉంది. ఇప్పటికే ఇది అత్యధిక స్థాయిలో పొంగి, ప్రవహిస్తోంది. మరో మూడు రోజుల్లో ఇంకో 3 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు ఈ సరస్సులోకి చేరే ఛాన్స్ ఉంది. దీంతో ఈ సరస్సు కూడా ఉప్పొంగి, స్థానిక ప్రాంతాలను ముంచెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సరస్సులో నీటి స్థాయిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, వరద ముప్పును అంచనా వేస్తున్నామని అధికారులు తెలిపారు.అలాగే, సహాయక చర్య లపై కూడా అప్రమత్తంగా ఉన్నామన్నారు. బుధవారం నేపాల్‌లో ఆకస్మిక వరదలకు టిబెట్‌లోని ఒక మంచు ఫలకం పడిపోవడమే అనే ప్రచారం జరుగుతోంది. చైనా వాదన ప్రకారం దీని కారణంగా నేపాల్‌తో పాటు టిబెట్‌లోనూ పలువురు మరణించారు. టిబెట్‌లో ముగ్గురు మరణించగా, 558 మంది గల్లం తయ్యారు. నేపాల్ వైపు గల్లంతైన వారిలో 100 మంది వరకు తమ దేశ పౌరులు కూడా ఉన్నట్లు చైనా తెలిపింది. నేపాల్ వరద మృతు ల సంఖ్య 359కి చేరింది. గల్లంతైన వారి కోసం ప్రస్తుతం గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# ఇది దేశం ఎన్నడూ చూడని విపత్తు
# సాయపడ్డ భారత ప్రధానికి కృతజ్ఞతలు బాలేన్ షా



**నేపాల్ :**టిబెట్ సరిహద్దు ప్రాంతం లో ఊహించని విధంగా వచ్చిన ఆకస్మిక వరదల వల్ల నేపాల్ తీవ్రంగా నష్టపోయింది. భోటే కోశి నది లో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగి గ్రామాలు, ప్రాజెక్టు సైట్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించాయి. వందలాది మంది గల్లంతయ్యారు. ఈ దారుణ విపత్తుపై నేపాల్ ప్రధాని బాలేంద్ర బాలేన్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఇది దేశం ఎన్నడూ చూడని రీతిలో సంభవించిన ఘోర విపత్తు అని నేపాల్ ప్రధాని అభివర్ణించారు. బాధితుల రక్షణ, సహాయక చర్యల కోసం నేపాల్ ఆర్మీ, సాయుధ పోలీసు బలగాలు, విపత్తు నిర్వహణ బృందాలు పూర్తి స్థాయిలో రంగంలోకి దిగాయని వెల్లడి ంచారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా విరామం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.ఇప్పటికే రసువా జిల్లాలోని తిమురే ప్రాంతం నుంచి 21 మంది భారతీయులతో సహా 116 మందిని నేపాల్ ఆర్మీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చిందని తెలిపారు. బాధితులకు ఆహారం, తాత్కాలిక నివాసం, వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం తన వద్ద ఉన్న పూర్తి యంత్రాంగాన్ని వినియోగిస్తోందని భరోసా ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ సహా అంతర్జాతీయ దేశాలు సహాయం అందించేందుకు ముందుకు వచ్చినట్లు ప్రధాని తెలిపారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు నేరుగా ఫోన్ చేసి పరామర్శించి, 10 టన్నుల అత్యవసర సహాయక సామాగ్రిని పంపించారని నేపాల్ ప్రధాని చెప్పారు. భారత ప్రధానికి నేపాల్ ప్రధాని షా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాధితులెవరూ అధైర్యం పడవద్దని, అందరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని చేశారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.